క్లుప్తంగా

మున్సిపల్ కార్పొరేషన్ ఏసీపీగా శ్రీనివాస్


టి శ్రీనివాస్

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా టి శ్రీనివాస్ నియామకమయ్యారు. సీడీఎంఏ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. సోమవారం టి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్‌ను కలిసి జాయినింగ్ రిపోర్టు ఇచ్చారు. శ్రీనివాస్ షాద్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో టీపీవోగా పదోన్నతిపై నిజామాబాద్ కార్పొరేషన్‌కు బదిలీపై వచ్చారు. ఇదివరకు టీపీవోగా విధులు నిర్వహించిన సత్యనారాయణ గత నెల పదవీ విరమణ పొందారు.

మైనర్ల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్



సిరికొండ: వాహనాలు నడుపుతున్న మైనర్ల తల్లిదండ్రులకు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఎల్ రామ్ కౌన్సిలింగ్ ఇచ్చారు. వాహనాలను తనిఖీ చేస్తుండగా ముగ్గురు మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడగా వారిని పీఎస్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ



సిరికొండ: రాష్ట్ర స్థాయి వేదిక్ మ్యాథ్స్, అబాకస్ పోటీల్లో సిరికొండ సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ నర్సయ్య పేర్కొన్నారు. హైదరాబాద్‌లో విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఎనిమిది మంది విద్యార్థులు పాల్గొనగా నలుగురు ప్రథమ, ఇద్దరు ద్వితీయ, ఇద్దరు ప్రోత్సాహక చాంపియన్‌షిప్ అవార్డులు సాధించారు. వైద్య నిపుణులు డాక్టర్ మధు వారణాసి, సీఈవో హరిచరణ్ విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, పూజిత్ పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయంలో యజ్ఞం



జక్రాన్‌పల్లి: మండలంలోని నారాయణపేటలో సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమార్చన, యజ్ఞం నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవాలను పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రాజేందర్, సాయన్న, వెంకట్, శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

ఆలయానికి భూమిపూజ



నిజామాబాద్ రూరల్: నగరంలోని బ్యాంక్ కాలనీలో ఉన్న శ్రీసత్యనారాయణ స్వామి ఆలయ ఆవరణలో శ్రీబాల హనుమాన్ ఆలయ నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యులు సోమవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ, బ్యాంక్ కాలనీ కమ్యూనిటీ సభ్యులు,భక్తులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

కవితలకు ఆహ్వానం



నిజామాబాద్ రూరల్: హరిదా రచయితల సంఘం, నవ్య భారతి గ్లోబల్ విద్యాసంస్థల సంయుక్త నిర్వహణలో కవితలు, రచనల పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ వైల్డ్ ఫొటోగ్రాఫర్, నవ్య భారతి గ్లోబల్ స్కూల్ అధినేత క్యాతం సంతోష్ కుమార్ తెలిపారు. సోమవారం స్కూల్ ఆవరణలో కవితలు, రచనల ఆహ్వానానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ.. పోటీల్లో పాల్గొనే కవులు, కవయిత్రులు, రచయితలు తెలంగాణ భాషలోనే రచనలు చేయాల్సి ఉంటుందన్నారు.మరిన్ని వివరాలకు 90300 33331 నంబర్‌ను సంప్రదించాలన్నారు. తెలంగాణ భాషలో మరింత సాహిత్యం రావాలన్న సంకల్పంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచరెడ్డి లక్ష్మణ్, నరాల సుధాకర్, తిరుమల శ్రీనివాస్ ఆర్య, డాక్టర్ మద్దుకూరి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

వేడుకలకు ముస్తాబైన నీలకంఠేశ్వరాలయం

- నేడు రథసప్తమి
- ఇందూరు కంఠాభరణంగా నిలుస్తున్న ఆలయం

నిజామాబాద్ రూరల్: ఇందూరు కంఠాభరణంగా నిలిచిన నీలకంఠేశ్వర ఆలయం రథ సప్తమి వేడుకలకు ముస్తాబైంది. మంగళవారం రథసప్తమిని పురస్కరించుకొని జాతర నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. జిల్లా కేంద్రం లోనే అతి పెద్ద జాతరగా ప్రసిద్ధి చెందింది. ఇందూరు నగరానికి ఈశాన్య భాగంలో స్వయంభూ లింగాకారంలో ఈశ్వరుడు కొలువైన కొవెల. 14 వందల ఏళ్ల క్రితమే నిర్మితమై జిల్లాకు తలమానికంగా నిలిచిందీ పురాతన ఆలయం. రెండు రోజుల పాటు కొనసాగు జాతరకు జిల్లా వాసులతో పాటు ఆదిలాబాద్, హైదరాబాద్, నిర్మల్, మహారాష్ట్ర నుంచి భక్తులు స్వామి వారి దర్శనం కోసం వస్తుంటారు. సాయంత్రం రథాన్ని ఊరేగించనున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు, అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.


ఆలయం ఎదుట ఉన్న రథం

ఘనంగా వసంత పంచమి వేడుకలు


వాసవి స్పేస్ పాఠశాలలో సరస్వతి మాతల రూపంలో విద్యార్థినులు


జిల్లా కేంద్రంలోని స్టార్ వరల్డ్ స్కూల్‌లో..

- సరస్వతి మాతలుగా దర్శనం ఇచ్చిన విద్యార్థినులు
- చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన

సాక్షి నెట్‌వర్క్: వసంత పంచమి వేడుకలను నిజామాబాద్ అర్బన్, రూరల్ ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సరస్వతి మాత విగ్రహానికి విద్యార్థులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన చేయించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు వసంత పంచమి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం వారికి నోట్‌బుక్కులు, పెన్నులు అందజేశారు.


సిరికొండ కిడ్స్ పార్క్ పాఠశాలలో..


మోపాల్: బోర్గాం(పి) జెడ్పీహెచ్‌ఎస్‌లో..


జక్రాన్‌పల్లి తేజస్ స్కూల్‌లో..


సారంగాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో..

పట్టా భూముల సమస్యలను పరిష్కరించాలి

ధర్పల్లి: రామడుగు ప్రాజెక్టు గ్రామంలోని పట్టా భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకుంటే ఆందోళనలు చేస్తామని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రామడుగు ప్రాజెక్ట్ గ్రామంలోని పట్టా భూముల సమస్యలపై అనేక దఫాలుగా ఉన్నతాధికారులకు వినతిపత్రాలు, ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. నాయకులు రమేశ్, దామోదర్, సాయారెడ్డి, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

ఏడుకు చేరిన ఎంపీటీసీ స్థానాలు

- దత్తాపూర్, తొండాకూర్ కలుపుతూ మరో ఎంపీటీసీ స్థానం

డొంకేశ్వర్: కొత్త మండలాల్లో ఎంపీటీసీ స్థానాల విభజన ప్రక్రియ దాదాపు పూర్తయింది. జనవరి 30న డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఇచ్చిన అధికారులు ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను స్వీకరించారు. వాటిని పరిశీలించిన అధికారులు ప్రజాభిప్రాయం మేరకు ఎంపీటీసీ స్థానాల విభజనతో పాటు అవకాశం ఉన్న చోట కొత్త స్థానాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు సోమవారం ఎంపీటీసీ స్థానాల తుది జాబితాను విడుదల చేశారు. డొంకేశ్వర్ మండలంలో ఇది వరకు ఆరు ఎంపీటీసీ స్థానాలు ఉండగా, కొత్తగా దత్తాపూర్, తొండాకూర్‌ను కలిపి మరో స్థానాన్ని ఏర్పాటు చేశారు. దీంతో మండలంలో ఎంపీటీసీ స్థానాల సంఖ్య ఏడుకు చేరింది. ఇటు డొంకేశ్వర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయం కూడా ముస్తాబై ప్రారంభానికి సిద్ధంగా ఉంది.


డొంకేశ్వర్ మండల పరిషత్ కార్యాలయం

ఎంపీటీసీ స్థానాలు	ఓటర్లు
అన్నారం(సిర్పూర్)	2496
దత్తాపూర్(తొండాకూర్)	2821
డొంకేశ్వర్	3732
జీజీ నడ్కుడ (గాదేపల్లి, చిన్నయానం)	2912
మారంపల్లి(గంగా సముందర్)	3098
నికాల్‌పూర్(కోమట్‌పల్లి)	2616
నూత్‌పల్లి	2913

కొమురయ్యకే బీసీటీయూ మద్దతు


సమావేశంలో మాట్లాడుతున్న బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు వినోద్‌కుమార్

నిజామాబాద్ అర్బన్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్యకే తమ పూర్తి ఉంటుందని బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య, రెంజర్ల నరేశ్, రాఘవాపురం గోపాలకృష్ణ, కైరంకొండ బాబు, కొట్టాల రామకృష్ణ, కొట్టూరు రమేశ్, శంకర్, రమణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటా..

నిజామాబాద్ అర్బన్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తానన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు, కృష్ణవేణి, బద్రినాథ్, వెంకట్రావు, రామకృష్ణారెడ్డి, కీర్తి సుదర్శన్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



ధర్పల్లి: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో బాలకృష్ణ సోమవారం తనిఖీ చేశారు. కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, పిల్లలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. వంట సామాగ్రి నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



మోపాల్: నగర శివారులోని బృందావన్ గార్డెన్‌లో సోమవారం నిర్వహించిన తన సమీప బంధువుల వివాహానికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి దంపతులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ముగిసిన హరిహర క్షేత్ర బ్రహ్మోత్సవాలు


ఉత్సవ విగ్రహాలతో పండితులు, ఆలయ కమిటీ సభ్యులు

డిచ్‌పల్లి: మండలంలోని బర్ధిపూర్‌లో ప్రసిద్ధి చెందిన శ్రీహరిహర క్షేత్ర ద్వాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం శ్రీవారికి చక్రస్నానం, మహా పూర్ణాహుతి, కుంభ ఆరాధన, కుంభ ప్రదక్షిణ, ధ్వజా అవరోహణ, నివేదన, వేద ఆశీర్వచనం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు. వేదపండితులు పరాంకుశం వెంకట సీతారామాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో ఆలయ అర్చకులు రాహుల్‌శర్మ, రాజశేఖర శర్మ, ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

బీసీ కులగణనలో సామాజిక న్యాయం లేదు


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్

- బడ్జెట్ వెరీ గుడ్ అని ప్రజల భావన
- మీడియా సమావేశంలో బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్

సుభాష్‌నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన వారి ఉద్ధరణ, సాధికారత కోసం కాదని, సర్వే సామాజిక న్యాయంగా లేదని బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ విమర్శించారు. కేవలం ముస్లిములను బీసీలుగా చూపడం కోసం సర్వే చేసినట్లుగా ఉందని అన్నారు. సోమవారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీసీల కులగణన సర్వే బుట్టదాఖలు చేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. పదేళ్ల క్రితం సకల జనుల సర్వే చేసినా ఎలాంటి ప్రయోజనం లేదని అందుకే బీఆర్‌ఎస్‌ను ప్రజలు ఇంటికి పంపించారని పేర్కొన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై వ్యాఖ్యలు సరికాదు..

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రైతులు, మహిళలు, మధ్యతరగతి ప్రజలు, సూక్ష్మ పారిశ్రామిక వేత్తలు, ఇతర అన్నివర్గాల వారు వెరీ గుడ్, ఫీల్ గుడ్ అంటున్నారని, కానీ కాంగ్రెస్ మాత్రం గాడిద గుడ్డు అనడం సరికాదని ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ అధిష్టానానికి కప్పం కట్టేందుకు వారికి బంగారు బాతు గుడ్లు కావాలని, మంత్రులకు వసూళ్లు కావాలని ఆరోపించారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాల్లో కాషాయ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి న్యాలం రాజు, నాగోళ్ల లక్ష్మీనారాయణ, మాదాసు స్వామి యాదవ్, నారాయణ యాదవ్, బద్దం కిషన్, నాగరాజు, తారక్ వేణు, ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేణుకాఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

మోపాల్: మండలంలోని న్యాల్‌కల్ గ్రామంలో శ్రీ రేణుకాఎల్లమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాలతో ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. ఉదయం నుంచి అర్చనలు, అభిషేకాలు, హోమం, ఇతర పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఉత్సవాలకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్ గౌడ్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కెతావత్ యాదగిరి, డీసీసీ ప్రధానకార్యదర్శి గడ్కోల్ భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచులు గంగాప్రసాద్, కూర గంగాధర్, నాయకులు కిరణ్‌రావు, ఉమ్మాజి నరేశ్, ప్రతాప్‌సింగ్, సతీశ్‌రావు, అంజాగౌడ్, గంగాధర్ గౌడ్, రాజేశ్వర్ గౌడ్, దేవిదాస్ గౌడ్, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు

విద్యార్థులు మంచి మార్కులు సాధించాలి

ధర్పల్లి: విద్యార్థులు పట్టుదలతో చదివి ఒత్తిడికి గురికాకుండా పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఎస్సై రామకృష్ణ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని లిటిల్ హార్ట్స్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు 'ది పవర్ విత్ ఇన్ యూ'అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై రామకృష్ణ హాజరై మాట్లాడారు. విద్యార్థులు పరీక్షల సమయంలో ఏకాగ్రతతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. అనంతరం ఇన్ ఫాక్ట్ మోటివేషనల్ స్పీకర్స్ విద్యార్థులకు పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తల్లిదండ్రుల ప్రత్యేకతను తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్, హెచ్‌ఎం సాధన, మోటివేషనల్ స్పీకర్స్ మహేశ్ కుమార్, నవనీత మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్సై రామకృష్ణ

విద్యార్థులకు అవగాహన

మోపాల్: మండలంలోని కంజర శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల, మహాత్మాజ్యోతిబాపూలే బాలుర పాఠశాల, కేజీబీవీలోని విద్యార్థులకు లెప్రసీపై స్పర్శ లెప్రసీ అవెర్‌నెస్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ పీఎంవో శ్రీనివాస్, డాక్టర్ సంతోష్ విద్యార్థులకు లెప్రసీవ్యాధిపై వివరించారు. ప్రధానోపాధ్యాయు లు, ఏఎన్‌ఎం పద్మ, వనజ, విద్యార్థులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	84,300	వెండి(కిలో)	96,500
22 క్యారెట్స్	77,790	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	40	60
బెండకాయ	50	90	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	50	90	దోసకాయ	30	50
దొండకాయ	35	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	10	20	కరివేపాకు	60	100
మెంతికూర	15	30	చామగడ్డ	40	80
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	80
పుదీనా	40	80	చిక్కుడుకాయ	30	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.40, 4.40, 7.25, 10.00
స్క్రీన్-3	ఏజెంట్ గై 001(తెలుగు)-11.00 4.40 మదగజరాజ(తెలుగు)-1.30 ,7.30 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)-10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	మదగజరాజ(తెలుగు)-10.10 10.45 డాకు మహారాజు (తెలుగు)-1.20 7.40 - దేవా(హిందీ)-4.25
స్క్రీన్-3	దేవా(హిందీ)-10.45 7.15 10.30 మహిష(తెలుగు)-2.00 రొమాంటిక్ లైఫ్(తెలుగు)-4.30
స్క్రీన్-4	ఏజెంట్ గై001(తెలుగు)-11.15 స్కై ఫోర్స్(హిందీ)-1.30 10.25 మదగజరాజ(తెలుగు)-4.15 ప్రేమిస్తావా(తెలుగు)-7.25
లలితామహల్	మదగజరాజ (తెలుగు)
దేవి	డాకు మహారాజు(తెలుగు)
నటరాజ్	రాచరికం(తెలుగు)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)